RNI NO. APTELL/ 2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 270 శనివారం 15 ఆగష్టు 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ krk7018@gmail.com పేజీలు :4 రూ॥1/-


### ట్యాంక్ బండ్ వద్ద కోడితో BRS మహిళల నిరసన

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ట్యాంక్ బండ్ పరిసరాల్లో బీఆర్ఎస్ మహిళా నాయకులు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కీలక సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు మండిపడ్డారు. ఈ నిరసనలో భాగంగా మహిళా నేతలు చేతిలో కోడిని పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. హైకోర్టు స్టే విధించినా దానిపై ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ దాఖలు చేయకపోవడం వెనుక నిర్లక్ష్యం ఉందో, లేక పథకాలను ఎగ్గొట్టే కుట్ర ఉందో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

### వాహనాల తనిఖీలు

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో నాకాబంది కార్యక్రమం ను శుక్రవారం నిర్వహించారు. నిజామాబాద్ నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాం బ్రిడ్జి వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నాకాబంది చేపట్టారు. నేరాల నియంత్రణ , అసాంఘిక కార్యకలాపాల కు అడ్డుకట్ట వేయడంతో పాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా నాకాబంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.





Happy Independence Day

పాఠకులకు, ప్రకటనలకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలషులకు, అధికారులకు, నాయకులకు,
80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
పబ్లిషర్ : కొక్కు రవికుమార్
ప్రజాగళం





## ఇదే మంచి తరుణం..

### ఇలాంటి సర్కార్ ఇప్పట్లో మళ్లీ రాదు..



2లో

## తెలంగాణలో రూ.200 కోట్లతో కొత్త పథకం.

### 18,766 ఆటోలు ఈవీలుగా మార్పు, కేబినెట్ నిర్ణయాలివే!



తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే పథకానికి రూ. 200 కోట్లతో ఆమోదం లభించింది. అర్హులైన ఆటో డ్రైవర్లకు గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు సబ్సిడీ అందనుంది. మరోవైపు.. సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వాలని నిర్ణయించారు. విద్య, సాగునీరు, పారిశ్రామిక విధానాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కీలక నిర్ణయాల దిశగా తెలంగాణ కేబినెట్ అడుగులు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో రవాణా, వ్యవసాయం, విద్య, సాగునీరు, పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు వంటి పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణతో పాటు ఆటో డ్రైవర్లకు ఊరటనిచ్చేలా కొత్త పథకానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే రైతులకు సన్న రకాల ధాన్యంపై బోనస్, భారీ పెట్టుబడులను ఆకర్షించే గ్లోబల్ సమ్మిట్, కొత్త విద్యా సంస్థలు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై నిర్ణయాలు తీసుకుంది.

2లో

## కరూర్ తొక్కిసలాట బాధితులకు ఉద్యోగాలు.. మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే

2లో

## హైదరాబాద్‌లో భారీ గ్యాస్ దందా.



### పోలీసుల పక్కా ప్లాన్.. 750 సిలిండర్లు, యంత్రాలు సీజ్

అక్రమ మినీ సిలిండర్ల గుట్టురట్టు
నలుగురు నిందితుల అరెస్ట్, సీజింగ్
అధికారిక డీలర్ల వద్దే కొనుగోలు

హైదరాబాద్ నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మినీ గ్యాస్ సిలిండర్లను తయారు చేస్తూ, బహి రంగ మార్కెట్లో విక్రయిస్తున్న ఒక అంతర్రాష్ట్ర ముఠా గుట్టును రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విజయవంతంగా రట్టు చేశారు. గత రెండేళ్లుగా నగరంలో రోజుకు వేయికి పైగా మినీ సిలిండర్లలో గ్యాస్ నింపి విక్రయిస్తున్న ఈ ముఠా సమాచారం అందుకున్న పోలీసులు పక్కా ప్లాన్‌తో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఆర్‌జీఐఏ పరిధిలోని గగన్ పహాడ్ వద్ద బొలేరో వాహనాన్ని తనిఖీ చేయడంతో ఈ ముఠా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులను లోతుగా విచారించగా, రాజాపూర్ గ్రామంలోని ఒక గోదాములో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా సిలిండర్లను తయారు చేస్తున్నట్లు తేలింది. ఈ దాడుల్లో మొత్తం 750 మినీ గ్యాస్ సిలిండర్లు, 7 తయారీ యంత్రాలు, ఒక రవాణా వాహనాన్ని సీజ్ చేశారు. బాధ్యులపై ఆర్‌జీఐఏ, రాజాపూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, భద్రతా ప్రమాణాలు లేని మినీ సిలిండర్లను వాడటం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను కేవలం లైసెన్స్ ఉన్న అధికారిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, ఎక్కడైనా అక్రమంగా తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్.

3లో

-అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న జిల్లా బంజారా ప్రజలు

## దేశంలో జోరందుకున్న రుతుపవనాలు..

### ఎల్‌నినో ప్రభావానికి చెక్.. 15 రోజులు భారీ వర్షాలు

ప్రస్తుత వర్షాకాలంలో ఆగస్టు మాసంలో నైరుతి రుతుపవనాలు అత్యంత చురుగ్గా మారడంతో దేశ వ్యాప్తంగా వర్షాల జోరు పెరిగింది. రాబోయే రోజుల్లో బంగాళాఖాతంలో వరుసగా అల్పపీడన వ్యవస్థలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. యూరోపియన్ సెంటర్ ఫోర్‌కాస్ట్స్ నివేదిక ప్రకారం, రానున్న 15 రోజుల్లో దేశంలోని మధ్య, తూర్పు, ఉత్తర ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురిసే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వర్షాల ఫ్యాక్టరీగా పిలిచే బంగాళాఖాతం ఈసారి సాధారణం కంటే ఎంతో చురుగ్గా మారి ఒకదాని వెనుక ఒకటి అల్పపీడనాలను సృష్టిస్తోంది. ఇవి భూభాగం వైపు కదులుతుండటం వల్ల ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సుదీర్ఘమైన వర్షపాత విరామం లేకపోవడం వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా రైతులకు ఎంతో మేలు చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్..

### డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారీ పెట్టుబడుల సదస్సు



అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అవుతోంది. డిసెంబర్‌లో 3 రోజుల పాటు భారీ పెట్టుబడుల సదస్సును నిర్వహించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో జరిగే ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ ప్రణాళికతో పాటు డిఫెన్స్, ఏరోస్పేస్, ఫార్మా, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించనున్నారు. తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తాజాగా సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ‘ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0’ నిర్వహణకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో మూడు రోజుల పాటు ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహించాలని నిర్ణయించింది. గతేడాది నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కంటే ఈసారి మరింత విస్తృత స్థాయిలో సదస్సును నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఈసారి ఇన్వెస్ట్ తెలంగాణ ప్రధాన థీమ్‌గా.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు వివరించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సదస్సు ఏర్పాట్ల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. విదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులను ఆకర్షించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రణాళికను కూడా గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచానికి పరిచయం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది.

2లో

## “ఇది నాకూ విద్యార్థులకూ మధ్య విషయం”

### బీసీఐ నిర్ణయంపై సీజేఐ సూర్య కాంత్ సంచలన కామెంట్లు

**నాల్సార్ విద్యార్థుల నమోదుపై బీసీఐ నిషేధం రద్దు**
**జోక్యం చేసుకోవడానికి వాళ్లెవరంటూ సీజేఐ తీవ్ర ఆగ్రహం**
**ఇది నాకూ విద్యార్థులకు మధ్య విషయమంటూ క్లారిటీ**

హైదరాబాద్ నాల్సార్ లా వర్సిటీ 2026 గ్రాడ్యుయేట్ విద్యార్థుల నమోదును నిలిపివేస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరసన హక్కును సమర్థిస్తూ.. తమకు విద్యార్థులకు మధ్య ఉండే విషయంలో జోక్యం చేసుకోవడానికి బీసీఐ ఎవరని ప్రశ్నించారు. సర్వోన్నత న్యాయస్థానం కఠిన వైఖరితో బీసీఐ ఆ వివాదాస్పద ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకుంది.




2లో

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక

శుక్రవారం
14 -08-2026

## సంపాదకీయం

# వెలిగొండ నిర్వాసితుల పోరుబాట

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సుదీర్ఘ కాలంగా ప్రజలు పోరాడుతున్నారు. ఫ్లోరైడ్ నీళ్ళతో బాధలు, సాగునీరు లేక కరువు, వలసలు. ఫలితంగా దుర్భర పరిస్థితులు. మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల్లో నాలుగున్నర లక్షల ఎకరాల భూమి సాగు చేయడానికి సుంకేశుల, గొట్టిపడియ తదితర 11 గ్రామాల్లో 8 వేల పైచిలుకు కుటుంబాలవారు 74 వేల ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం ఇచ్చారు. కానీ తమ ఇళ్ళు, భూములు, గ్రామాలు, జీవనాధారాన్ని త్యాగం చేసిన ప్రజల జీవితాలు గాలిలో దీపం అయ్యాయి, వారి మెడ మీద కత్తి పెట్టారు. ఖాళీ చేయకపోతే కరెంటు కట్! క్రిమినల్ కేసులంటూ అధికారులు బెదిరిస్తున్నారు.

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు 2008 నుండి నిర్వాసితులుగా మారిపోయారు. వారి భూములను ప్రభుత్వం సేకరించింది. అప్పటి నుండి వారికి పంట రుణాలు లేవు, రైతు భరోసా లేదు, సబ్సిడీలు లేవు, సంక్షేమ పథకాల అమలు లేదు, అభివృద్ధి లేదు. వారి పునరావాసం, పరిహారం, జీవనోపాధి, ఇళ్ళ నిర్మాణం వంటి సమస్యలు ఇన్నేళ్ళయినా పరిష్కరించలేదు. ప్రభుత్వం సుమారుగా 7,555 కుటుంబాలను గుర్తించి, రెండుసార్లుగా గెజిట్ ప్రకటించింది. ఇటీవల నివేదికలలో 7,321 కుటుంబాలకు సంబంధించిన చెల్లింపుల గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నది. వాస్తవంగా మొదట 2007లో ప్రాజెక్టు గెజిట్ ప్రకటించినప్పుడు 3,901 కుటుంబాలను మాత్రమే గుర్తించారు. 2016, 2017 సంవత్సరాల్లో 18 సంవత్సరాలు నిండినవారిని కూడా నిర్వాసితుల జాబితాలో చేర్చాలని చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 2019 ఆగస్టు 31వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను గుర్తించి మరో 3,013 మందిని అర్హులుగా తేల్చి గెజిట్ ప్రకటించారు. కానీ 2019 నుండి ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదు. ప్రభుత్వం ప్రకటిస్తున్న సంఖ్యలలో తేడాలున్నాయి. సుమారు 600 కుటుంబాలు గెజిట్‌లో ప్రకటించకపోవడం లేక సర్వేలోనే లబ్ధిదారుల జాబితాలలో లేకుండా పోయారు. ఉదాహరణకు ఆవుల పిచ్చయ్య అన్నదమ్ములు ఐదుగురు. మిగిలిన నలుగురు అన్నదమ్ముల పేర్లు జాబితాలో చోటు చేసుకున్నాయి. కానీ పిచ్చయ్య పేరు జాబితాలో లేదు. ఆయన 2025లో మరణించారు. ఇప్పుడు తన భార్య, ఒక మేజర్ అయిన కొడుకు ఉన్నారు. వారి పేర్లు జాబితాలో చేర్చమని కోరుతున్నా ఇంత వరకూ చేర్చలేదు. ఇలాంటి వాటికి భారీగా లంచాలు వసూలు చేస్తున్నారు. భూసేకరణ చట్టం–2013 కేవలం భూమికి డబ్బు చెల్లించే చట్టం మాత్రమే కాదు. ఈ చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే గ్రామాలలో 3 రెట్లు అదనంగా ధర చెల్లించాలి. అంతేకాదు భూమి కోల్పోయిన కుటుంబాలు తమ జీవితాన్ని తిరిగి పునర్నిర్మించుకునేలా సహాయం కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. నష్టపరిహారం చెల్లించేటప్పుడు భూమి విలువతో పాటు ... పంటలు, చెట్లు, ఇతర ఆస్తులకు కలిగే నష్టం, జీవనోపాధిపై ప్రభావం, అంతేగాక ఇల్లు, వ్యాపార స్థలం మార్చుకున్నందున కలిగే ప్రభావం వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చట్టం చెబుతుంది. కానీ అధికారులు, ప్రభుత్వం ఈ చట్టాన్ని పక్కకు నెట్టేస్తున్నారు, అమలును నిరాకరిస్తున్నారు. ఆగస్టు 6వ తేదీన ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ కొద్దిమంది నాయకులను పిలిచి ఆగస్టు 24 నాటికి ఇళ్ళు ఖాళీ చేయాలని చెప్పడం నిర్వాసితుల కుటుంబాలపై బాంబు వేసినట్లయింది. ఈ సంవత్సరం రైతులు సాగు చేస్తుంటే ప్రభుత్వం మీరు ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని, సాగు చేయవద్దని చెప్పలేదు. అంతేకాదు ఇప్పటివరకూ పరిహారం కూడా ఇవ్వలేదు. పరిహారం ఇచ్చాక ఆరు నెలల సమయం ఇవ్వాలి. కాంట్రాక్టర్లకు ఎంత కావాలంటే అంత ఎప్పటికప్పుడు చెల్లించిన ప్రభుత్వం మా గురించి ఎందుకు పట్టించుకోదు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్వాసితుల ఇళ్ళ నిర్మాణం ఎక్కడా మొదలు కాలేదు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు పూర్తి కాలేదు. అక్కడ పాఠశాలలు లేవు. వాటర్ ట్యాంకుల నిర్మాణం అరకొరగా ఉంది. జీవనోపాధి ఏర్పాట్లే లేవు. అంతేగాదు, గొట్టిపడియా గ్రామానికి ఇంకా భూసేకరణ చేయాల్సి ఉంది. వీటన్నింటినీ పూర్తి చేయకుండా ఖాళీ చేయమనడం అంటే వారిని ప్రాజెక్టులో ముంచడమే. ఆనాడు జిల్లా కలెక్టర్ ఇళ్ళు కట్టిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. పద్దెనిమిదేళ్ళు నిండిన యువత సమస్య వెలిగొండ నిర్వాసితులకు సంబంధించిన ఒక కీలకమైన అంశంగా ముందుకొచ్చింది. 2019 నాటికి మైనర్లుగా ఉన్న పిల్లలు సుమారుగా 1500 మంది ఇప్పుడు మేజర్లు అయ్యారు. ప్రాజెక్టు ఆలస్యమైనందుకు ఈ యువతీయువకులు బలవుతున్నారు. వారు అప్పటికి మైనర్లు కాబట్టి పక్కన పెడతాం అనడం న్యాయ సమ్మతమా? ప్రాజెక్టు ఆలస్యం కావడం వల్ల నిర్వాసితుల కుటుంబాల్లో మైనర్లు యువకులుగా మారితే వారి హక్కులను కూడా పున:పరిశీలన చేయాలి. అందుకే 2013 చట్టం ప్రకారం 18 ఏళ్ళు నిండిన యువతకు హక్కుల్ని వర్తించే విధంగా ప్రభుత్వం జులై 2026ను కటాఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులివ్వాలని యువత ఆందోళన చేస్తున్నారు. పోలీసు లాఠీలకు వెరవకుండా నిలబడుతున్నారు. తాజా అంచనాల ప్రకారం పద్దెనిమిదేళ్ళు నిండిన వారికి సంబంధించిన అదనపు చెల్లింపుల కోసం సుమారుగా రూ.180 కోట్లు అవసరమవుతుంది. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.180 కోట్లు కేటాయించలేరా? అని యువత ప్రశ్నిస్తున్నది. ప్రభుత్వం తక్షణం యువతపై ప్రత్యేక సర్వే చేయాలి. గ్రామాలవారీగా వారి వివరాలను ప్రకటించాలి. అర్హతపై ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రభుత్వ ప్రకటన ప్రకారం మరో 4,761 మందికి పరిహారం వెంటనే చెల్లించాలి. అంతేగాక అధికారుల పొరపాట్ల కారణంగా అన్ని అర్హతలున్నా జాబితాలో తప్పిపోయిన కుటుంబాలను పరిశీలించి వారిని కూడా జాబితాలో చేర్చాలి. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి కావాలి. ఇళ్ళ నిర్మాణానికి ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకాన్ని అమలు చేయాలి. నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్‌ను ప్రభుత్వం బల్క్‌గా సరఫరా చేయాలి. ఇళ్ళ నిర్మాణం మొదలు కానిచోట కాలనీ మంజూరు చేసేశాం అనే ప్రకటన కాకుండా ప్రతి కుటుంబం కనీసం నివసించగలిగే స్థాయిలో పునరావాసాన్ని పూర్తి చేయాలి. అందుకు ప్రజలకు సమయం ఇవ్వాలి. శ్రీశైలం నిండుతుందో, నిండదో ఎవరూ చెప్పగలిగే పరిస్థితి లేదు. శ్రీశైలం బ్యాక్ వాటర్ మీద ఆధారపడిన ప్రాజెక్టు ఇది. నీళ్ళు వస్తున్నాయనే పేరిట అర్థాంతరంగా ఖాళీ చేయమనడం మానవ హక్కులను, చట్ట హక్కులను ఉల్లంఘించడమే. ఇప్పటివరకు తాగునీటి అవసరాల కోసం నిర్మాణం చేయాల్సిన వాటర్ ట్యాంకులనుగానీ, పైప్‌లైన్లు గానీ, సాగునీటికి అవసరమైన కాల్వల నిర్మాణాలు గానీ ఇంకా పూర్తికాలేదు. వెలిగొండ ప్రాజెక్టు నిండినా ఈ నిర్మాణాలు పూర్తి కాకుండా తాగునీరు, సాగునీరు అందుబాటులోకి రాదు. ప్రభుత్వం పారదర్శకంగా నిర్వాసిత కుటుంబాలు, పరిహారం చెల్లించిన కుటుంబాలు, పరిహారం చెల్లించాల్సిన కుటుంబాలు, ఒటిఎస్ ఎంచుకున్న కుటుంబాలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎంచుకున్న కుటుంబాలు, పద్దెనిమిదేళ్ళు నిండిన కొత్త అర్హుల సంఖ్య తదితర వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. దళారులకు రూ.10 వేల నుండి రూ.2.5 లక్షల వరకు లంచాలుగా ఇవ్వాల్సి వస్తున్నదని నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు. 2006 నాటి రేషన్ కార్డులు కావాలని అధికారులు అడుగుతున్నారు. అవి ఎవరు ఇవ్వాలి? అధికారులే కదా! వైసిపి పాలనలో ఒక టన్నెల్ పూర్తి చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం రెండో టెన్నెల్‌ను పూర్తి చేసింది. అప్పుడుగానీ, ఇప్పుడుగానీ మెగా ఇంజనీరింగ్ కంపెనీకి చెల్లింపుల గురించి రెండు ప్రభుత్వాలూ జాగ్రత్తగా చూసుకున్నాయి. కానీ పునరావాసం సంగతి మాత్రం రెండు ప్రభుత్వాలకూ పట్టలేదు. గతంలో గండికోట ప్రాజెక్టు పూర్తికాకుండానే నీరు వదిలి నిర్వాసితులను నీట ముంచింది.

## కరూర్ తొక్కిసలాట బాధితులకు ఉద్యోగాలు.....

గతేడాది సెప్టెంబరులో కరూర్ జిల్లాలో తమిళనాడు సీఎం విజయ్ రాజకీయ ప్రచారం సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకుని 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తొక్కిసలాటలో చనిపోయినవారి కుటుంబాల్లోని వారికి ఇటీవల తమిళనాడు ప్రభుత్వం ఉద్యోగాలను కల్పించింది. అయితే, ఇది చెల్లుబాటు కాదంటూ మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు వెలువరించగా.. విజయ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా, హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. అంతేకాదు, ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించడానికి మీరు ఎవరు? అంటూ వ్యాఖ్యానించింది. కరూర్ తొక్కిసలాట బాధితులకు ఉద్యోగాల విషయంలో సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఈ నియమాకాలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధించింది. హైకోర్టు తీర్పును తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేస్తు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఓ దురదృష్టకర విషాదం సంభవించినప్పుడు దానికి స్పందనగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి కల్పించిందని వ్యాఖ్యానిస్తూ.. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేయడాన్ని ధర్మాససం ప్రశ్నించింది. గత నెల 10న కరూర్‌లో పర్యటించిన తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్సెప్టెంబరు 2025 తొక్కిసలాటలో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబాల్లో అర్హులైన 31 మంది వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలను అందజేశారు. దీనిని వ్యతిరేకిస్తూ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.జులై 27న నియమాకాలు చెల్లుబాటు కావని తీర్పు వెలు వరించింది. దీంతో విజయ్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్ర యించింది. కరూర్‌లో విజయ్ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మంది గాయపడిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాల్లోని సభ్యులకు ఉద్యోగాలను కల్పిస్తూ జారీచేసిన ఉత్తర్వులను జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్‌ల ధర్మాసనం రద్దుచేసింది. అంతేకాదు, అవసరమైతే బాధితులకు ఆర్థిక సహాయం అందజేయాలని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగం అర్హత ఉన్నవారే దక్కాలని, అది ఉచితంగా పంచిపెట్టేది కాదని పేర్కొంది. ప్రభుత్వ బస్సు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాల్లోని వ్యక్తులకు ఇలాగే ఉద్యోగాలు కల్పిస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

## దేశంలో జోరందుకున్న రుతుపవనాలు..

**ఎల్‌నినో ప్రభావానికి అడ్డుకట్ట:**

ఈ ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు తలెత్తుతాయేమోనన్న ఆందోళన తీవ్రంగా ఉండేది. అయితే బంగాళాఖాతంలో నిరంతరం ఏర్పడుతున్న బలమైన అల్పపీడనాలు మాన్‌సూన్ సర్క్యులేషన్‌ను నిలకడగా ఉంచుతూ ఎల్‌నినో ప్రతికూల ప్రభావాన్ని సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయి. దీనివల్ల సీజన్‌లో వర్షపాత లోటు పెరగకుండా సాధారణ స్థాయి వర్షపాతం నమోదయ్యేందుకు మార్గం సుగమమైంది.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్..

హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు, మౌలిక వసతుల అవకాశాలను పెట్టుబడిదారుల ముందుంచేలా ప్రత్యేక కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. తెలంగాణలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఫార్మా, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, తయారీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచ దేశాలకు ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు, స్టార్టప్‌ల విజయాలను కూడా అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. కొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వివిధ రంగాల్లో తెలంగాణకు చెందిన సంస్థలు, స్టార్టప్‌లు సాధించిన విజయాలతో పాటు వినూత్న ఉత్పత్తులు, ఆవిష్కరణలను ప్రదర్శించే ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను కూడా ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0లో ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రానికి మరిన్ని భారీ పెట్టుబడులను తీసుకురావడం, పరిశ్రమల విస్తరణకు అనుకూల వాతావరణాన్ని ప్రపంచానికి తెలియజేయడం ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అవకాశాలను ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా కొత్త పెట్టుబడి ప్రతిపాదనలకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇదే మంచి తరుణం..

## ఇలాంటి సర్కార్ ఇప్పట్లో మళ్లీ రాదు..

కేసీఆర్ కులవృత్తులను అడ్డం పెట్టుకుని పేద, బడుగు బలహీన వర్గాలను మరింత బలహీన పర్చాలని చూశారని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. బర్లు గొర్లు కాసుకోమన్నారని కేసీఆర్‌నుద్దేశించి విమర్శల దాడి చేశారు. చేపలు పట్టుకోవడం, చెప్పులు కుట్టుకోవడంతో బలహీన వర్గాలను పరిమితం చేయడం ద్వారా వారిని రాజ్యాధికారానికి దూరం చేయాలనే కుతంత్రాలకు పాల్పడ్డారని సీఎం ధ్వజమెత్తడం చర్చకు తెర తీసింది. బీసీలు, దళితులు తమ కులవృత్తులకు పరిమితం చేసి.. వారి పిల్లలను మాత్రం అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను చేర్చాలనే ఎత్తుగడ కేసీఆర్ నాటి నినాదంలో దాగుందని ఆయన ఆరోపించారు. మన తాతలు, ముత్తాలు, తల్లిదండ్రులు.. ఇవే పనులు చేస్తూ మనల్ని కష్టపడి చదువులు చెప్పిస్తుంటే.. కేసీఆర్ వచ్చి మళ్లీ కులవృత్తుల పేరిట బర్లు, గొర్లు కాసుకోమన్నాడన్నారు. బడుగు బలహీన వర్గాలు కలెక్టర్లు ఎస్పీలు కావొద్దా..? ఇంజనీర్లు, డాక్టర్లు కావొద్దా..? ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కావొద్దా..? అని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఉన్నత వర్గాల పిల్లలకు మాత్రమే ఆ యోగ్యం దక్కాలని, బడుగు, బలహీన వర్గాలు తమ చెప్పు చేతల్లో ఉంటూ చెప్పులు కుట్టుకుంటూ, కుల వృత్తులు చేసుకుంటూ ఉండాలనే దొర అహంకారమే కేసీఆర్‌లో ఉందనే విధంగా చేసిన కామెంట్స్ పొలిటికల్ సర్కిల్లలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పుడున్నది రేవంత్‌రెడ్డి అని, ఇలాంటి ప్రభుత్వం, సీఎం మళ్లీ మళ్లీ మీకు దొరకదని ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

నాణ్యమైన విద్య, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించి.. ఉన్నత చదువులు భారం లేకుండా చదివించే బాధ్యత తనదేనన్నారు. తల్లిదండ్రులపై భారం పడకుండా ఓ అన్నలా చదివించేది నేనే.. మిమ్మల్ని అన్ని రంగాల్లో రాణించేలా చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేసేదీ నేనే అని హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. చదువుతో మీ తలరాతను మార్చుకోవాలని, తెలంగాణ విద్యాపరంగా ఉన్నతంగా ఎదిగితే దేశానికి మంచి పేరు వస్తుందని, తద్వారా దేశం ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారాయన. విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం 18 గంటలు పనిచేస్తానన్నారాయన. మీ కలలను నిజం చేసి చూపుతానన్నారు. ఇలాంటి అవకాశాన్ని వదులుకోకండని విజ్ఞప్తి చేసిన సీఎం.. ఇలా విద్యార్థుల కోసం, వారి అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేసే ప్రభుత్వాలు తరుచూ రావన్నారాయన. అందుకే ఈ సర్కార్‌ను కొనసాగించండని .. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని, దీనికి యువత మద్దతు ఉండాలని పరోక్షంగా యువతను కోరారు ఈ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి.

# తెలంగాణలో రూ.200 కోట్లతో కొత్త పథకం.

## 18,766 ఆటోలు ఈవీలుగా మార్పు, కేబినెట్ నిర్ణయాలివే!

ఆటో డ్రైవర్లకు భారీ ఊరట

హైదరాబాద్‌ను పచ్చని నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నగరంలో ప్రస్తుతం నడుస్తున్న 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించనుంది. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనంపై గరిష్ఠంగా రూ.1.50 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. పాత ఆటోకు ఈవీ కిట్ అమర్చుకోవడం లేదా పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త ఈ–ఆటో కొనుగోలు చేయడానికి ఈ సహాయం ఉపయోగించుకోవచ్చు.

రైతులకు రూ.500 బోనస్

సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 7 రకాల సన్న ధాన్యానికి ఈ ఏడాది నుంచి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనుంది. రైతులకు ఈ పంటలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను రైతు వేదికలు, గ్రామ పంచాయతీల ద్వారా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో సేకరించిన మిగులు ధాన్యాన్ని ఈ–ఆక్షన్ ద్వారా విక్రయించేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

విద్య, సాగునీటి రంగాల్లోనూ కీలక నిర్ణయాలు

ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అదనంగా ఏడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో మంజూరైన పాఠశాలల సంఖ్య 86కి చేరనుంది. మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశకు రూ.2,100 కోట్ల అంచనా వ్యయాన్ని ఆమోదించారు. ఈ ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో కాలుష్యకారక పరిశ్రమలను శివార్లకు తరలించే ఎగ్జిట్ పాలసీ దరఖాస్తుల గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించారు.

# “ఇది నాకూ విద్యార్థులకూ మధ్య విషయం”

## బీసీఐ నిర్ణయంపై సీజేఐ సూర్య కాంత్ సంచలన కామెంట్లు

హైదరాబాద్‌లోని ప్రముఖ నాల్సార్ లా విశ్వవిద్యాలయం 2026 గ్రాడ్యుయేట్ విద్యార్థుల నమోదును నిలిపివేస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) జారీ చేసిన ఆదేశాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఉన్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచిస్తూ.. ఈ విషయంలో అనవసరంగా తల దూర్చవద్దని బీసీఐకి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్య కాంత్ మిశ్రా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇది నాకూ విద్యార్థులకు మధ్య విషయం అని తేల్చి చెప్పారు. దీంతో బీసీఐ ఆ వివాదాస్పద ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకుంది.

అసలేం జరిగిందంటే..?

నాల్సార్ విశ్వవిద్యాలయ కాన్వొకేషన్‌కు ప్రధాన న్యాయమూర్తి హాజరు కావడాన్ని నిరసిస్తూ కొందరు విద్యార్థులు చేపట్టిన ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన బీసీఐ.. దీనిపై విచారణ పూర్తయ్యే వరకు 2026 బ్యాచ్‌లోని ఏ ఒక్క విద్యార్థినీ న్యాయవాదిగా ఎన్‌రోల్ చేయవద్దని దేశంలోని అన్ని స్టేట్ బార్ కౌన్సిళ్లను ఆదేశించింది. దీనికి తోడు ప్రచారానికి సూత్రధారులైన వారి వివరాలపై నివేదిక ఇవ్వాలని వైస్ ఛాన్సలర్‌ను కోరింది. అయితే సుప్రీం కోర్టు జోక్యంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. చాలామంది విద్యార్థులకు దీనితో సంబంధం లేదని, ప్రధాన న్యాయమూర్తిని అవమానించే ఉద్దేశం వారికి లేదని గ్రహించిన బీసీఐ.. సర్క్యులర్ జారీ చేసిన కొద్ది గంటల్లోనే ఆ వివాదాస్పద నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

“నేనూ ఒకప్పుడు ఆందోళనల్లో పాల్గొన్నా”: సీజేఐ స్పష్టత

బీసీఐ తీసుకున్న చొరవపై సుప్రీం కోర్టు సీజేఐ సూర్య కాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “ఇది తీవ్రంగా ఖండించాల్సిన విషయం. విద్యార్థిగా ఉన్న రోజుల్లో నేను కూడా ఆందోళనలు, నిరసనల్లో చురుగ్గా పాల్గొన్నాను. ఇది నాకూ, విద్యార్థులకూ మధ్య ఉండే ఒక రకమైన భావ వ్యక్తీకరణ. ఇందులో జోక్యం చేసుకోవడానికి బీసీఐ ఎవరు?'' అని సీజేఐ ఘాటుగా ప్రశ్నించారు. ఈ ఘటనకు సంబంధించి నాల్సార్ విద్యార్థులపై గానీ, అధ్యాపకులపై గానీ ఎలాంటి కఠినమైన లేదా క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని ఆదేశిస్తూ.. జారీ చేసిన ఆదేశాలపై వివరణ ఇవ్వాలని బీసీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

‘హక్కులను కాలరాయడమే’: ఎస్సీబీఏ నిరసన

మరోవైపు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్సీబీఏ) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ కూడా బీసీఐ చర్యను “అసమంజసమైనది, చట్టవిరుద్ధమైనది” అని అభివర్ణించారు. బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రాకు రాసిన లేఖలో.. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛగా మాట్లాడే హక్కును ఉపయోగించుకున్నందుకు లా విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను అడ్డుకోవడం వారిని భయభ్రాంతులకు గురి చేయడమేనని విమర్శించారు.

విశ్వవిద్యాలయాలు స్వేచ్ఛా ఆలోచనలకు, చర్చలకు నిలయాలని, ఒక రాజ్యాంగ వ్యవస్థతో విభేధించినంత మాత్రాన వారిని వృత్తిలోకి రాకుండా అడ్డుకోవడం తగదని తేల్చి చెప్పారు. సీజేఐ సూర్య కాంత్ విద్యార్థుల ఆందోళనలను మద్దతు ఇవ్వడంపై మీ అభిప్రాయం ఏమిటి? ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ బాక్స్‌లో తెలియజేయండి.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
14 -08-2026



# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో భారీగా ఏర్పాట్లు.

## ఏర్పాట్లను పర్యవేక్షించిన ఇన్‌చార్జ్ కలెక్టర్, పోలీస్ కమిషనర్.

నిజామాబాద్‌లో ఆగస్టు 15 ( ప్రజా గళం ప్రతినిధి) 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ ఇన్‌చార్జ్ కలెక్టర్ భవేష్ మిశ్రా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో వేదిక , బారికేడింగ్ , అతిథుల కూర్చునే ఏర్పాట్లు , పార్కింగ్ , ట్రాఫిక్ నియంత్రణ , భద్రతా చర్యలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు , అధికారులు , ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న కార్యక్రమం విజయవంతంగా , ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన బందోబస్తు , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) భుజంగ రావు , ఎ.ఆర్ ఏసీపీ శ్రీరాములు , మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సి.ఐలు , ఆర్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి.



నిజామాబాద్, ఆగస్టు 14 ( ప్రజాగళం ప్రతినిధి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని, వేదిక, సీటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టం, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# అంబం(వై) చెరువులో ప్రమాదవశత్తు పడి వ్యక్తి మృతి.

ఎడపల్లి,ఆగస్టు 14: (ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామ శివారులోని చెరువులో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి నాగం చిన్న పోశెట్టి(46)మృతి చెందాడు.ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపిన వివరాలు ప్రకారం..అంబం(వై)గ్రామానికి చెందిన నాగంచిన్న పోశెట్టి ఈ నెల 12 వ తేదీన సాయంత్రం నిజామాబాద్ లోని తన సోదరి ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు.వెళ్ళిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని గంగ మ్మ ఆలయం సమీపంలో గల పోతాయి చెరువులో మృత దేహం తెలియాడటం స్థానికులు గుర్తించి కుటుం బ సభ్యులకు సమాచారం ఇచ్చారు.చెరువు వద్దకు వెళ్లి భార్య,కుటుంబ సభ్యులు చూడగా పోశెట్టి శవమే నని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని వెలికి తీయించి పంచనామా నిర్వహించారు.పోస్టు మార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోశెట్టి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వేళ్ళి ప్రమాదవాశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చుని,అతని మృతిపై ఎటువంటి అనుమానం లేదని భార్య నాగం సాయమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ రమ తెలిపారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14: (ప్రజా గళం) బోధన్ డివిజన్ బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.చందూరు మండలంలోని మేడిపల్లి తండా,లక్ష్మీ సాగర్ తండా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన తన చేతుల మీదుగా ప్రారంభించారు.మేడిపల్లి గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం మేడిపల్లి నుంచి లక్ష్మీ సాగర్ వరకు ఎస్ డిఎఫ్ నిధులు రూ.కోటి వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిం చారు.అలాగే లక్ష్మీ సాగర్ నుంచి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లేందుకు ఎస్ డిఎఫ్ నిధులు రూ. 70 లక్షల వ్యయంతో నిర్మించిన మెటల్ రోడ్డు,లో లెవెల్ వంతెన ను కూడా ప్రారంభించారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగాఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్.

## -అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న జిల్లా బంజారా ప్రజలు

## -నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో పూజా కార్యక్రమాలు.




నిజామాబాద్ సిటీ , ఆగస్టు14 (ప్రజాగళం ) బంజారా తీజ్ ఉత్సవం, దీనిని తీజారి అని కూడా పిలుస్తారని ఇది భారతదేశంలోని సంచార తెగకు చెందిన బంజారా సమాజానికి సంబంధించిన ముఖ్యమైన వేడుక అని ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి , డాక్టర్ సులోచన రాణి, డాక్టర్ బిలోజీ నాయక్ లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బంజారాలకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉందని . తీజ్ పండగ వారి సంప్రదాయాలలో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు . హిందూ పురాణాలలో మూలాలున్న ఈ పండుగ పురాతన కాలం నాటిదని. వైవాహిక ఆనందం భక్తికి ప్రతీకగా శివ పార్వతిల కలయికను తీజ్ గుర్తుచేస్తుందన్నారు.తీజ్ పండగ శ్రావణ మాసం (జూలై-ఆగస్టు) లో జరుపుకుంటామన్నారు. పెళ్లి కానీ ఆడపడుచు లు, బంజారా మహిళలు తమ భర్తల, కుటుంబాల ఆశీర్వాదం కోసం పార్వతీ దేవి కటాక్షం కొరకు ఉపవాసం, ప్రార్ధనలు, పూజలు చేస్తారన్నారు.ఈ పూజ కార్యక్రమంలో పువ్వులు, ఆకులు, రంగురంగుల రంగోలీలతో గృహాలు, దేవాలయాలను అలంకరిస్తారన్నారు.జానపద పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తారని,పార్వతీ దేవికి ప్రార్ధనలు, పండ్లు స్వీట్లు సమర్పించి ఒకరికి ఒకరు బహుమతులు, సాంప్రదాయ వస్త్రాలను మార్పిడి చేసుకుంటారన్నారు. తీజ్ వైవాహిక సామరస్యం, ప్రేమ, భక్తి యొక్క ప్రాముఖ్యత ను బలపరుస్తుందన్నారు.ఇది బంజారా సంస్కృతి, సంప్రదాయాలు సమబంధాన్ని ప్రదర్శిస్తుందన్నారు.. ఈ పండగ బంజారా ప్రజల మధ్య సంతోషం, వేడుకలను ప్రోత్సహిస్తుందన్నారు . నిజామాబాద్ నగరం ఈ నెల 14వ తేదీ నుండి 23 వ తేదీ వరకు గిరిజన బంజారా మహిళలు యువతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా 9 రోజుల పాటు అంగరంగ వైభావంగా నిర్వహించుకుంటున్నారు. ఇందులో భాగంగా పెళ్లికాని ఆడపడులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో గోధుమ విత్తనాలతో బుట్టలకు ఎంతో పవిత్రంగా నీరు పోస్తారన్నారు. భక్తిశ్రద్ధలతో బంజారా గిరిజన యువతులు తమ భవిష్యత్తు బాగుండాలని, సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని ఈ సాంప్రదాయ పండు నిర్వహిస్తారన్నారు . ఇది గిరిజనుల ఆనవాయితీ అని చెప్పారు.తొమ్మిది రోజులు పెళ్లి కానీ ఆడపడుచులు పూజలు నిర్వహించిన అనంతరం సమీపంలో చెరువులో కానీ నదిలో కానీ వీటిని నిమజ్జనం చేస్తారన్నారు .

బంజారా ఫెస్టివల్ అనేది ఒక శక్తివంతమైన అర్థవంతమైన వేడుక అని , ఇది బంజారాల గొప్ప వారసత్వం, సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బంజారా సంఘ ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పాంచజన్య సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ.

## -పార్టీ ఆవిర్భావం తర్వాత జిల్లాకు తొలిసారిగా కవిత :సభ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం




నిజామాబాద్ సిటీ ఆగస్టు 14( ప్రజాగళం) ఈనెల 31న నిజామాబాద్ లో పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు టీఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ సభకు రానున్నారని వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ తీసుకున్న 5 లక్ష్యాలను కవిత వివరిస్తారన్నారు . పార్టీ సిద్ధాంతాలను పల్లె పల్లెకు చేరువ చేయాలని కవిత ఈ సభ ద్వారా పిలుపునివ్వనున్నారని పేర్కొన్నారు.పాంచజన్య సభ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం నిజామాబాద్ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని శ్రేణులకు రాష్ట్ర నాయకులు సూచించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు రానున్న కవితకు పెద్ద ఎత్తున సభ విజయవంతం చేసి ఘన స్వాగతం పలకాలని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అలీం తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే సభతో ప్రధాన పార్టీలకు వెన్నులో వణుకు పుట్టాలని కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్ రఘు పేర్కొన్నారు. నిజామాబాద్ లో జరిగే పాంచజన్య సభకు డాక్టర్ రఘు ను ఇన్చార్జిగా ఇప్పటికే ప్రకటించారన్నారు.ప్రతి పల్లె నుండి భారీ ఎత్తున శ్రేణులు కదలాలని టీఆర్ఎస్ నాయకులు రంగునవీన్ ఆచారి పిలుపునిచ్చారు. కవితక్క రాష్ట్రంలో అందరికి ఆడబిడ్డ అయితే నిజామాబాద్ జిల్లాకు కోడలు అని ఈ జిల్లా బిడ్డను ఆదరించి అక్కున చేర్చుకోవాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. శ్రేణులు ఆ దిశగా నడుంబిగించి అన్ని వర్గాల ప్రజలను కదిలించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున సభను ఈనెల 31కు మార్చినట్లు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి నవీన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సమస్యల మీద ఇప్పటికే పార్టీ నుండి ఉద్యమాలు నిర్వహించినందున ఆ వర్గాలను కూడా సమీకరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఎం.ఎ అలీమ్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా. రఘు, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి,టీఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో అస్తవ్యస్థ పరిస్థితులపై ఇంచార్జ్ కలెక్టర్ అసహనం.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు.

## తక్షణమే పారిశుధ్య సమస్యను చక్కదిద్దాలని ఆదేశం.



నిజామాబాద్, ఆగస్టు 14 ( ప్రజా గళం ప్రతినిధి): నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, బయట ప్రాంగణంలోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థను చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ.హెచ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడంతో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
14 -08-2026

# వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్.

## గంటల వ్యవధిలోనే దొంగను పట్టుకున్న నందిపేట్ పోలీసులు..

## వివరాలు వెల్లడించిన నందిపేట్ ఎస్సై వినయ్.



నందిపేట్ ఆగస్టు 14 ( ప్రజా గళం) ఒంటరి మహిళలే లక్ష్యంగా వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను గంటల వ్యవధిలోనే నందిపేట్ పోలీసుల అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిపేట ఎస్సై వినయ్ వివరాలను వెల్లడించారు. నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్ కేసుల ను ఛేదించడంజరిగిందన్నారు. అంతర్ జిల్లా దొంగ నుండి 4 తులాల 3 గ్రాముల బంగారు పుస్తేల తాడులు, బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం జరిగిన వరుస చైన్ స్నాచింగ్ (బంగారు గొలుసుల దొంగతనం) కేసులను గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు ఎస్సై తెలిపారు.సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు. నందిపేట్ మండలం బాద్గుణ గ్రామానికి చెందిన నాలేశ్వరం దిలీప్ అనే నిందితుడు గతంలో 2025 డిసెంబర్ మాసంలో తన సంబంధీకులతో కలసి 'రమేష్' అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడన్నాడు.ఆ కేసును కోర్టులో కొట్టివేయించడానికి డబ్బులు అవసరం కావడం తో, ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్స్ చేయాలని ప్లాన్ వేశాడని ఎస్సై వినయ్ వెల్లడించారు. పోలీసులకు, సీసీ కెమెరాలకు దొరకకుండా ఉండేందుకు బైక్ నంబర్ ప్లేట్ 25 ను 9490 (జు 100) పై రెండు వేర్వేరు టీ-షర్టులు (వైట్, బ్లూ) మార్చుకుంటూ నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. నందిపేట్ పరిధిలో (బజార్ కొత్తూర్ శివారు) మాయాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒంటరిగా ఉన్న ఒక వృద్ధురాలికి లిఫ్ట్ ఇస్తానని బైక్‌పై ఎక్కించుకుని, మార్గమధ్యలో బజార్ కొత్తూర్ శివారు తోటల వద్ద ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకొని పారిపోయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మాక్లూర్ పరిధిలో (గొట్టుముక్కల శివారు): అక్కడ నుండి వేరే టీ-షర్ట్ ధరించి, గొట్టుముక్కల గ్రామం వద్ద బైక్ వెనుక వెళ్తున్న మరో మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని వేగంగా పారిపోయాడు. దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించడానికి నిందితుడు శుక్రవారం నిజామాబాద్ వైపు వెళ్తుండగా, సిద్రాజ్ పల్లి సబ్ స్టేషన్ వద్ద నందిపేట్ పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.. పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు తాను చేసిన దొంగతనాల నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి ఒక పుస్తె ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2 తులములు (నందిపేట్ వద్ద లాగినది).రెండు పుస్తెలు ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2.3 గ్రాములు (గొట్టుముక్కల వద్ద లాగినది). ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుందామన్నారు. ప్రజలు, ముఖ్యంగా ప్రయాణాలు చేసే సమయంలో అపరిచిత వ్యక్తులను నమ్మి లిఫ్ట్ తీసుకోవద్దు. బంగారం లేదా విలువైన వస్తువులతో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలన్నారు.

సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని త్వరితగతిన పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందన్నారు. నిందితుడిని న్యాయస్థానం లో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించడమైనదని తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్.




నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 14( ప్రజాగళం) జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ ను సస్పెండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కార్యాలయంలో పలు అక్రమలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి కావడంతో ఉన్నతాధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డీఎంఈ) జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీకాంత్ ను సస్పెండ్ చేసిన విషయం జిల్లా అధికారులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లాలో నియామకాల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో రాష్ట్రస్థాయి అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నివేదికను ఉన్నతాధికారులకు పంపించగా సస్పెండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో జిల్లా అధికారులు ఈ విషయాన్ని వెల్లడించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. రెండు రోజుల క్రితమే సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినప్పటికీ ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అయితే శ్రీకాంత్ ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లా నుండి బదిలీపై నిజామాబాద్ కు వచ్చారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# బాన్సువాడలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ.



బాన్సువడ,ప్రజా గళం. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగింది.బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో దేశభక్తిని చాటుకున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు దేశ సమైక్యత, సమగ్రతను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ భారతదేశ చరిత్ర, సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ ఐక్యత, సమగ్రత ను చాటాలని పిలుపునిచ్చారు. 'నా దేశం.. నా జెండా.. నా గౌరవం' అనే నినాదం ప్రతి భారతీయుడి హృద యంలో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చీదురు సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, బీజేపీ కౌన్సిలర్ గజ్జల మహేష్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ప్రసాద్ కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు హనుమాన్లు, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ పంతులు, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, చీకట్ల రాజు, శ్యామల శ్రీకాంత్, పాశం భాస్కర్‌రెడ్డి, శివశంకర్, కొండని గంగారం, సాయిబాబా, యోగి, పురుషోత్తం, సచిన్, ప్రదీప్, మహేందర్, పద్మ, నరేష్, సాయిరెడ్డి, భూమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్,పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

**ఆలయ అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.**

**ఆలయ కమిటీకి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ సూచన.**

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి. :పులి శ్రీనివాస్ వెల్లడి..**



ఎడపల్లి,ఆగస్టు 24: (ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రా మంలోని కొండపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన టువంటి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయం తెలంగాణ లోని యాదగిరి గుట్ట తర్వాత జాన్కంపేట్ శ్రీలక్ష్మినర సింహ స్వామి ఆలయమని,ఈ ఆలయం ప్రక్యాతిగాం చిందని కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ అన్నారు.శ్రీ లక్ష్మినరసింహ స్వామీ దేవస్థానం నూతన కమిటీ చైర్మెన్ గా చిలుక రవితో పాటు పాలక వర్గ సభ్యులు శుక్రవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.వీరి చేత ఎండోమెంట్ ఇన్స్ స్పెక్టర్ సుజాత రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు నూతన కమిటీ పాలకవర్గం సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కొండమ చార్యులు,కృష్ణ మాచార్యులు వారి చేత అభిషేకం,పూజకార్యక్రమాలు చేయించి తీర్థ ప్రసా దాలు అందజేశారు.అనంతరం చైర్మెన్,కమిటీ డైరెక్టర్ లను ఆలయ కార్యనిర్వహణ అధికారి గింజుపల్లి వేణు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా పులి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎంతో ప్రసిద్ధి గాంచిన ఆలయానికి ధర్మకర్తలుగా ఎన్నుకోబడ్డారంటే మీరు ఎంతో పుణ్యం చేసుకొని ఉంటారని అన్నారు.అలాగే ఈ రోజు ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం స్వామివారికి సేవ చేసుకునే భాగ్యం మీకు కలిగిందని అన్నారు.ప్రభుత్వ ప్రధాన సలహాదారు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో ఆలయ కమిటీ నియామకం,ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు.ఆలయ కమిటీ ధర్మకర్తలుగా నియామ కం అయ్యాకా,గుడిలో ఉన్నా,బయట ఉన్నా గుడి అభివృద్ధిపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు.అలాగే ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యర్థం ఆలోచించాలని అన్నారు. పదవికాలంలో ఉన్నన్ని రోజులు నీతిగా,న్యాయంగా,ధర్మంగా,పనిచేయాలని సూచించారు.ఇటీవల దాతలు ఆలయం ప్రాంగాణంలోని పవిత్ర అష్టముఖి కోనేరు అభివృద్ధి కోసం ముందుకు రావడం జరిగింది అని,వారు కోనేరు కూడా చూసి వెళ్లడం జరిగింది అని తెలిపారు.అర్కిస్ట్ లు కూడా రావడం జరిగింది వారు కూడా త్వరలో పనులు చెప్పాడుటారని అన్నారు.ప్రతి కార్యక్రమానికి కమిటీ సహకారం ఉండాలని,దీనికి తోడుగా మా సహకారం కూడా తొడవుతుందని,దింతో ఆలయ అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని చెప్పారు.దేవస్థానం కింద ప్రాంగణంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హల్ భవనం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుం ది అని,అనంతరం ఫంక్షన్ హల్ నిర్వహణ బాధ్యతలు ఆలయ కమిటీకి అప్పగించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కమిటీ ముసు ముందు ఆలయ అభివృ ద్ధి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్,ఉపసర్పం చ్ నీలం కృష్ణ,ఆలయ చైర్మెన్ చిలుక రవి,కమిటీ డైరె క్టర్ లు గయక్వాడ్ మోహన్,బల్ల పసుల నర్సారెడ్డి, ఉడుత గంగాధర్,జింక లక్ష్మిలింగం,సావ్లే సంజయ్, మెట్టు రాజు,శ్రీరంగం కొండమాచార్యులు,ఎండో మెంట్ ఇన్స్ స్పెక్టర్ సుజాత రెడ్డి,ఈవో.గింజపల్లి వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం,ఆత్మ చైర్మన్ కృష్ణ రావు, నాయకులు శంకర్ నాయుడు,టి.విజయ్ కుమార్ గౌడ్, మిద్దె చిన్నయ్య, తాహేర్,జింక లింగం,చిక్కెల లక్ష్మణ్, జక్కం బాల్ లింగం,గంగప్రసాద్,క్రాంతి,ఆర్.లక్ష్మణ్ బాబు,శ్రీనివాస్,ఎంబ మోహన్,సృజన్,రహీమ్,సర్పం చ్ ల ఫోరం అధ్యక్షుడు నాగుల రాజుగౌడ్,సర్పంచ్ లు గెంటెఅలేఖ్య శ్రీనివాన్,నుండు కిషన్,దొడ్డి శ్రీనివాస్,చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,గోపరి స్రవంతి సుమన్,బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు,ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, సిబ్బంది,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను పట్టుకున్న పోలీసులు....

## ట్రాక్టర్‌లు, టాటా ఏస్ వాహనాలు సీజ్.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు..

## రూరల్ ఎస్ఐ రాజశేఖర్ వెల్లడి...

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు.: ఎస్ఐ హెచ్చరిక.

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14: (ప్రజా గళం) బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తగ్గేల్లీ గ్రామం లో మంజీరా వాగు నుండి అక్రమంగా ఇసుకను రవా ణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి,సంబంధిత వ్యక్తు లపై కేసులు నమోదు చేశారు.అదేవిధంగా మందర్న గ్రామంలో మంజీరా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 1 ట్రాక్టర్ తోపాటు 2 టాటా ఏస్ వాహనా లను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి వ్యక్తులపై కేసు లు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ రాజ శేఖర్ తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా మంజీరా నది,వాగుల నుండి ఇసుకను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమని,ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, అక్రమ రవాణాను అరికట్టేందు కు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నట్లు అయన తెలిపారు.



# బోధన్ పట్టణంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీ లు.....

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14: (ప్రజా గళం) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణం లో శుక్రవారం రాత్రి పోలీసులు విస్తృత వాహన తనిఖీ లు నిర్వహించారు.ఏసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.తనిఖీ లకు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.ఈ తనిఖీలో సీఐ వెంకటనారాయణ,ఎస్ఐలు, కానిస్టేబు ళ్లు ఉన్నారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com